# ప్రజలను నట్టేట ముంచేది కాంగ్రెస్సే

- మోసపూరిత మాటలతో మాయ..
- ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి


గద్వాలలో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను కోరుతున్న బండ్ల జ్యోతి

గద్వాల అర్బన్,నవంబర్ 24 : తెలంగాణ రాష్ట్రం రాకుండా చేసి ఏండ్ల తరబడి మోసం చేసి, ప్రజలను ఆర్థిక ఇబ్బందులతో నట్టేట ముంచుతున్నది కాంగ్రెస్ పార్టీనే అని ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని 16 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించే బీఅర్ఎస్ పార్టీని మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆమె మాట్లాడు తూ ఏళ్ల తరబడి ఉమ్మడిరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఏం సాధించింద ని, మోసపూరిత మాటలతో మాయ చేశారే తప్పా, అభివృద్ధి చేయలేదని గుర్తు చేశారు. ఇప్పుడు.. ఎట్లుంది.. తెలంగాణ.. అప్పు డు ఎట్లుండే తెలంగాణ... ఈ విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. మోసపూరిత మాటలతో కాలాయాపన చేసేది కాం గ్రెస్ పార్టీ అన్నారు. అలాగే ఈ మధ్యనే కాంగ్రెస్ పార్టీలో ఒక మహిళ నేత చేరి గద్వాల అభివృద్ధి చెందలేదు.. అంటూ ఆ రోపణలు చేస్తుంది. గత నాలుగున్నరేండ్ల లో ఏ పార్టీలో ఉన్నారో.. ప్రజలకు చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే సీఅర్ పిలిచి పెద్ద పదవి క్యాబినేట్ మంత్రి హోదా కల్పిస్తే నేడు కన్న తల్లి రొమ్ము తన్నినట్లు బీఅర్ఎస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో పెద్ద పద వి ఇస్తేనే న్యాయం చేయలేని నాయకురా లు చిన్న పదవి వస్తే ప్రజలకు ఏ న్యాయం చేస్తుందో.. ప్రజలు అలోచించాలని కో రారు. అధికార పార్టీలో నాలుగున్నర ఏం డ్లు పదవి అనుభవించి ఏం అభివృద్ధి చేసిం దో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం కేసీఅర్ సారథ్యంలో గద్వాలను ఈ అయిదేండ్లలో దాదాపు రూ.2వేల కోట్ల అభివృద్ధి చేశామన్నారు. జిల్లాలో ఏ నాయకుడు ఇంత పెద్ద మొత్తంలో అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, నవీన్‌రెడ్డి, ఉన్నారు.

### మల్దకల్‌లో..

మల్దకల్, నవంబర్ 24 : గద్వాల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్లజ్యోతి మండలంలో ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భా గంగా గురువారం రాత్రి ఇంటింటి ప్ర చారం నిర్వహించారు. పెద్దొడ్డి, శేషంపల్లి, తాటికుంట గ్రామాల్లో ఆమె పర్యటించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్నో ఏండ్లుగా పాలించిన పార్టీల వల్ల గద్వాల్ నియోజకవర్గం మొత్తం విద్యారంగంలో పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన బీకేఎంఆర్ ఈ ఐదేండ్లలో విద్యారంగానికి చెందిన ఎన్నో కళాశాలలను తెచ్చి విద్యార్థులకు విద్యను అందిస్తున్నాడన్నారు. అలాగే సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు వ చ్చాయని, ఆయా గ్రామాల్లో ప్రతిఇంటికి కూ డా లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మ ధుసూదన్ రెడ్డి, నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, సత్యారెడ్డి, సర్పంచ్ ప్రతాప్, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లన్న, రాముడు, కేశన్నగౌడ్ పాల్గొన్నారు.


కుచినేర్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ధరూరులో ప్రచారంలో పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి


నీలిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు

### తాటికుంటలో ముమ్మర ప్రచారం

మల్దకల్, నవంబర్ 24 : మండలంలో ని నీలిపల్లి, గార్లపాడు, కుర్తిరావుల చెర్వు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యం లో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రా వు చేసిన అభివృద్ధి పనులు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు మహిళ కార్యకర్తలు వివరించారు. ప్రస్తుత ఎన్నికల్లో ఎ మ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా నిలబడాడ్డని కావున ఎన్నికల్లో ప్రజలందరూ కలిసి బీకేఎంఆర్‌ను గెలిపించుకోవాలని కోరారు. అలాగే మండలంలో ని వివిధ గ్రామాల్లో కూడా బీఆర్ఎస్ అ భ్యర్థి తరుపున గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రచారం జోరుగా నిర్వహించా రు. కార్యక్రమంలో పటేల్ అరుణమ్మ, రా ధాదేవి, సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, తూం క్రిష్ణారెడ్డి, పాల్గొన్నారు.

### ప్రచారహోరు పెంచిన గులాబీ దళం



గార్లపాడులో ప్రచారం చేస్తున్న మహిళ కార్యకర్తలు

ధరూరు, నవంబర్ 24 : రెండో సీరియల్ నెంబర్ కారుగుర్తుపై ఓటేసి కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించుకుని, బీఆర్ఎస్ ప్ర భుత్వం సంక్షేమ పథకాలు ప్రతిఇంటికీ అందిద్దామని మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ఓటింగ్ సమయం ద గ్గర పడుతుండడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రే ణులు గ్రామాల్లో ప్రచార జోరు పెంచారు. మండల కేంద్రం లో బీఅర్ఎస్ నాయకులు స్థానిక ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని వివరిస్తున్నారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ స్వరాష్ట్ర ప్రభుత్వాన్ని మ నమంతా ఏకతాటిపైకి వచ్చి కారుగుర్తుకు ఓటేసి గెలిపించుకుంటే మన ఇళ్లంతా పథకాల మయమేనన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎ స్ నాయకులు డీవై రామన్న, మార్కెట్ డైరెక్టర్ నర్సింహులు, పాల్గొన్నారు.


పూజారితండాలో పొలం పనులు చేస్తున్న వారితో మాట్లాడుతున్న నాయకులు

### బీఆర్ఎస్ గెలుపు ఖాయం

కేటీదొడ్డి, నవంబర్ 24 : ఎమ్మెల్యే బం డ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరోసారి భారీ మె జారిటీతో గెలుపించుకుని అభివృద్ధిని మ రింత చేసుకుందామని వైఎస్ ఎంపీపీ రా మకృష్ణనాయుడు పేర్కొన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఆయన కుచినేర్ల గ్రా మంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే బండ్ల కృషి చేశారని, ఆయన సేవలకు, కేసీఆర్ ఇచ్చిన సంక్షేమానికి మనం కారు గుర్తుకు ఓటుకు వేయాలన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలిస్తుందని అక్కడ ప్రజల పరిస్థితి చాలా ఘోరంగా ఉందన్నారు. మనం నిత్యం కర్ణాటక ప్రాంతానికి వెళ్తూ ఉంటామని అక్కడ పరిస్థితులు గమనించాలన్నారు. అనంతరం పూజారితండాలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హరిప్రసాద్‌గౌడ్, చంద్రునాయక్ పాల్గొన్నారు.




**TAGORE COLLEGE OF EDUCATION**
(Approved by N.C.T.E. New Delhi and Affiliated to Palamuru University - Mahabubnagar)
TEACHERS COLONY, IEEJA - 509 127, JOGULAMBA GADWAL - DISTRICT, TELANGANA STATE.
COLLEGE CODE : TAGR
SPOT ADMISSIONS INTO B.Ed. COURSE FOR THE ACADEMIC YEAR 2023-2024.
It is to inform the Aspering candidates of B.Ed., that the seats which are not allotted to our college from **TS Edcet-2023** will be available for eligible candidates in Spot Admissions on **02-12-2023** at **11:00 AM** to **5:00 PM** in the college Premises.
The number of Available Seats - 14
For further details, contact:**9885853791, 9885714938.**
EMail ID:**tagr3314@gmail.com** Correspondent : M. SUMAN KUMAR

## మద్యం పట్టివేత

గద్వాల అర్బన్, నవంబర్ 24 : అక్రమంగా మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అబ్కారీ శాఖ సర్కిల్ సీఐ గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం ఎసై గోవర్ధన్ తన బృందంతో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా మల్దకల్ మండలంలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన బంగిరవి, హన్మంత్ వేరు వేరు ద్విచక్ర వాహనాల మీద అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తూ పట్టుబడ్డాడు. వారి వద్ద నుంచి 142 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. వాటి విలువ దాదాపు రూ.20వేల పైగా ఉంటుందని, అలాగే ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**PLOT FOR SALE**
★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**KIDNY STONES**
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794